News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :228 | ఖమ్మం | ఆదివారం సెప్టెంబర్ 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## విజయ్ ప్రచారసభలో
# తొక్కిసలాట
## 38 మంది మృతి





- మృతుల్లో 16 మంది మహిళలు.. 8 మంది చిన్నారులు
- మరో 50 మందికి పైగా ఆసుపత్రుల్లో..
- తమిళనాట ఘోర విషాదం

తమిళనాడులోని కరూర్‌లో.. సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభ సందర్భంగా ఘోర విషాద ఘటన సంభవించింది. తొక్కిసలాట చోటుచేసుకుని ఎనిమిది మంది చిన్నారులు సహా 38 మంది మరణించారు. వచ్చే ఏడాది తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికలకు సిద్ధమవుతున్న విజయ్ ఈ నెల 13న రాష్ట్రవ్యాప్త ప్రచారయాత్రను ప్రారంభించారు. శనివారాల్లో మాత్రమే రెండేసి జిల్లాల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ శనివారం నామక్కల్‌లో ఉదయం ప్రచారం చేపట్టి సాయంత్రం కరూర్ చేరుకున్నారు. అక్కడి వేలుసామిపురంలో రాత్రి 7.30 గంటలకు విజయ్ ప్రసంగిస్తుండగా ఆయనకు సమీపంగా వచ్చేందుకు పలువురు ప్రయత్నించారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. పిల్లలు, మహిళలు, వృద్ధులు అందులో చిక్కుకున్నారు. ఒకరి తర్వాత ఒకరు స్పృహతప్పి పడిపోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది.

వివరాలు 2లో..

## 3 దశల్లో పంచాయతీ
# ఎన్నికలు




- 2 దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- నిర్వహణ వ్యయం రూ.350 కోట్లు
- రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ

వివరాలు 2లో..

# మహోగ్ర మూసీ



- ఉస్మాన్‌సాగర్ 15 గేట్లు ఎత్తడంతో హైదరాబాద్ నగరానికి భారీ వరద
- 6 వంతెనలపై రాకపోకలు బంద్.. 12 కాలనీల మునక
- ఎంజీబీఎస్‌ను ముంచెత్తిన ప్రవాహం
- ఆర్టీసీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

వివరాలు 2లో..



## ప్రపంచ తీవ్రవాదానికి కేంద్రబిందువు పాక్

- ఐరాస వేదికగా భారత్ ధ్వజం
- ఐరాసలో మాట్లాడుతున్న జైశంకర్

న్యూయార్క్: పాకిస్థాన్ దశాబ్దాలుగా ప్రపంచ తీవ్రవాదానికి కేంద్ర బిందువుగా ఉందని, స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచీ భారత్ సీమాంతర ఉగ్రవాదం రూపంలో దాని నుంచి సవాళ్లు ఎదుర్కొంటూనే ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో పేర్కొన్నారు. ఇందుకు తాజా ఉదాహరణ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలకు మద్దతునిచ్చే వారు చివరికి తమనూ ఉగ్రవాద భూతం మట్టుబెడుతుందని గుర్తించాలన్నారు. ఐక్యరాజ్య సమితి ఆశించిన లక్ష్యాలు సాధించిందా అన్నది మనల్ని మనం ప్రశ్నించుకోవాలని సూచించారు.

వివరాలు 2లో..

## ఇక్కడున్నది ఎవరో మౌలానా మర్చిపోయినట్టున్నారు
## యోగి స్ట్రాంగ్ వార్నింగ్

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ లో జరిగిన హింసాత్మక ఘటన పై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిప్పులు చెరిగారు. వ్యవస్థను ఎవరు అడ్డుకున్నా తమ ప్రభుత్వం అమలుచేసే శిక్ష తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. శనివారం నాడిక్కడ జరిగిన 'వికసిత్ యూపీ' కార్యక్రమంలో సీఎం యోగీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐ లవ్ మహమ్మద్ ప్రచారానికి మద్దతుగా

వివరాలు 2లో..



## ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..

- తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
- రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీపడిందన్న కేటీఆర్
- ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. ఎన్నికలయ్యాక గజనీకాంత్ లా మారిపోయాడు: హరీశ్ రావు

వివరాలు 2లో..



## మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ATC, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలు



మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ), స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శనివారం (సెప్టెంబర్ 27) హైదరాబాద్ మల్లేపల్లి ఐటీఐ వేదికగా అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)ల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు

వివరాలు 2లో..

# అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేయండి!

..బీసీ రిజర్వేషన్లపై విచారణ అక్టోబర్ 8 కి వాయిదా




- మీరు ఎన్నికలు నిర్వహించినా మేం కేసు విచారిస్తం
- గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా జీవో ఎలా ఇచ్చారు
- సెక్షన్ 285ఏ సవరించి 3 నెలలు కాకుండానే జీవో ఎందుకు?
- కోర్టుల జోక్యం ఉండకూడదంటే ఎలా?
- పది రోజుల ఎన్నికలు వాయిదా వేసుకోండి
- ఆగస్టు 31న గవర్నర్ కు పంపి.. నెల తిరగక ముందే జీవో ఇస్తారా?
- మూడు నెలల పరిమితిని సుప్రీం విధించింది కదా
- బీసీ రిజర్వేషన్లపై చట్ట ప్రకారం ముందుకెళ్లండి

వివరాలు 2లో..

## పార్టీలో కీలక బాధ్యతల నుంచి తప్పుకున్న సీపీఐ నారాయణ

పార్టీలో కీలక బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు సీపీఐ నారాయణ ప్రకటించారు. గత కొన్నేండ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆయన తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. 75 ఏండ్ల వయస్సు నిండడంతో ఈ నిర్ణయం తీసుకున్న ట్లు చెప్పారు.



వివరాలు 2లో..

## పార్టీలో కీలక బాధ్యతల నుంచి తప్పుకున్న సీపీఐ నారాయణ

- మొదటి పేజీ తరువాయి

ఇకపై సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా నారాయణ కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీగఢ్ లో జరిగిన సీపీఐ 25వ మహాసభలో కీలక నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. 75ఏండ్లు దాటితే రిలీవ్ కావాలని నిర్ణయించిందని తెలిపారు. అందుకే నాయకత్వ స్థాయి నుంచి పదవీ విరమణ చేశానని చెప్పారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారం కోసం ఇకపై పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాత్రం డి.రాజా పదవీకాలాన్ని పొడిగిస్తూ జాతీయ మహాసభల్లో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

## ఇక్కడున్నది ఎవరో మౌలానా మర్చిపోయినట్టున్నారు

మొదటి పేజీ తరువాయి

నిరసనలకు పిలుపునిచ్చిన స్థానిక మతాధికారి, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ తౌకీర్ రజా ఖాన్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి యోగీ సూటిగానే ఈ హెచ్చరికలు చేశారు. నిన్న, ఒక మౌలానా రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నారో మర్చిపోయినట్టున్నారు. ఈ వ్యవస్థను ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆపేస్తానని ఆయన అనుకుంటున్నారేమో. కానీ మేము ఒక విషయం చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాం. రోడ్ల దిగ్బంధన కావచ్చు, కర్ఫ్యూ కావచ్చు, అల్లర్లకు పాల్పడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా భవిష్యత్ తరాల వారికి మేము గట్టి గుణపాఠం చెప్పితీరుతాం అని యోగి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 2017 కు ముందు వ్యవస్థను నిలిపివేసే ట్రెండ్ నడిచిందని, కానీ 2017 తర్వాత నుంచి ఒక్క కర్ఫ్యూని కూడా తాము అనుమతించలేదని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అప్పటి నుంచే ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కథ మొదలైందని వివరించారు. బరేలీలో శుక్రవారం నాడు హింసాకాండ చెలరేగింది. మౌలానా తౌఖీర్ రజా ఇచ్చిన పిలుపుతో 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారంలో భాగంగా మసీదు సమీపంలో పెద్దఎత్తున జనం గుమిగూడారు. ఇందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆందోళనకారులు వారి పై రాళ్లు రువ్వారు. దీంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ జరిపారు. ఈ ఘటనలో 22 మంది పోలీసులు గాయపడగా, పలు మారణాయుధాలు పట్టుబడినట్టు అధికారులు తెలిపారు. హింసాకాండకు ప్రేరేపించిన రజాతో సహా 8 మందిని పోలీసులు జైలుకు పంపారు. మొత్తం 39 మందిని అదుపు లోకి తీసుకున్నారు. ఇదంతా ముందస్తు కుట్ర లో భాగమేని డీఐజీ అజయ్ కుమార్ సాహ్ని తెలిపారు. వీడియో సాక్ష్యాలతో హింసకు పాల్పడిన వారందరినీ గుర్తించి కఠినమైన శిక్ష పడేలా చేస్తామని చెప్పారు.

## ప్రపంచ తీవ్రవాదానికి కేంద్రబిందువు పాక్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సహకారం పెంపొందాలని పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రాధేయపడింది భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ పెటల్ గహ్లోత్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పోరాటం నిలపాలంటూ పాకిస్థాన్ సైన్యం తమను ప్రాధేయపడిందని చెప్పారు. భారత్-పాక్ వ్యవహారాల్లో తృతీయపక్ష జోక్యానికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు. "..ఈ ఉదయం పాకిస్థాన్ ప్రధాని ప్రదర్శించిన నాటకీయతను సర్వప్రతినిధి సభ వీక్షించింది. ఒకనాడు ఉగ్రవాదాన్ని ప్రశంసించింది ఈ ప్రధానే. వారి విదేశాంగ విధానానికి కేంద్ర బిందువు ఉగ్రవాదమే" అని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ ప్రారంభించి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిందని తెలిపారు. "భారత్‌పై మరిన్ని దాడులు చేస్తామని పాకిస్థాన్ మే 9 వరకు హెచ్చరించింది. ఆ మరుసటిరోజు.. ఇక పోరాటం ఆపండంటూ ప్రాధేయపడింది" అని పెటల్ గహ్లోత్ వివరించారు.

## అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేయండి!

హైదరాబాద్: బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై ఇవాళ హైకోర్టులో వాడివేడి వాదనలు జరిగాయి. ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా ప్రభుత్వం జీవో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని బెంచ్ ప్రశ్నించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మూడు నెలల కాల పరిమితి ఉందని, ఆగస్టు 31న గవర్నర్ పరిశీలనకు బిల్లు పంపి నెల రోజులు కూడా కాకముందే ఎలా జీవో జారీ చేస్తారని అడ్వొకేట్ జనరల్ ను ప్రశ్నించింది. కేసు వాయిదా వేస్తే నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని పిటిషన్ తరపు న్యాయవాది తెలిపారు. దీనిపై ఏజీ సుదర్శన్ రెడ్డిని బెంచ్ ప్రశ్నించింది. ఈ అంశంపై రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, చట్ట సభను గౌరవించాలని కోరారు. దీనిపై స్పందించిన కోర్టు గవర్నర్ కు పంపిన బిల్లుకు ఇంకా గడువు ఉందని నవంబర్ లో ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. సింగిల్ బెంచ్ సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందని ఏజీ ధర్మాసనానికి తెలిపారు. కేసు విచారణను ఈ నెల అక్టోబర్ 8వ తేదీకి వాయిదా వేస్తున్నామని, అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వవదని సూచించింది. పది రోజుల పాటు ఎన్నికలు వాయిదా వేసుకోవాలని సూచించింది.

**నవంబర్ వరకు ఆగండి**

42% పెంచుకోవాలనుకుంటే నవంబర్ వరకు ఆగాలని బెంచ్ సూచించింది. గవర్నర్ ఏమీ చెప్పకుంటే ఆ బిల్లు పాస్ అయినట్టే కదా? అప్పటి వరకు ఆగాల్సిందేనని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే రిట్ పిటిషన్లు అడ్మిషన్ కాదు.. అప్పుడెలా..? అని బెంచ్ ప్రశ్నించింది. విచారణ సందర్భంగా పది రోజుల వరకు ఎన్నికలు ఆపగలరా..? అని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. తాము ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా మెరిట్స్ ప్రకారం విచారణ నిర్వహిస్తామని బెంచ్ తెలిపింది.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ATC, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు

. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 65 ఏటీసీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్?గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర యువతకు సాంకేతిక నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. ఈ మేరకు దావోస్?లో టాటా గ్రూప్?తో చర్చలు జరిపామని చెప్పారు. మొత్తం రూ.2400 కోట్లతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని.. ఇందులో రూ.2100 కోట్లు టాటా సంస్థ పెడితే ప్రభుత్వం రూ.300 కోట్లు పెట్టిందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేశామని.. ఏడాదిలో అవి పూర్తి అవుతాయని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు.

# విజయ్ ప్రచారసభలో తొక్కిసలాట

ఉద్రిక్తత చోటుచేసుకుంది. 8 మంది చిన్నారులు, 16 మంది మహిళలు సహా 38 మంది మరణించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

**అతికష్టంపై సహాయక చర్యలు..**

పరిస్థితిని అంచనా వేసిన విజయ్ తన ప్రసంగాన్ని నిలిపివేసి తోసుకోవద్దంటూ వారించే ప్రయత్నం చేశారు. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోవడంతో సహాయక చర్యలకు ఆదేశించారు. సమీపాన ఉన్న అంబులెన్స్ వద్దకు బాధితులను తీసుకెళ్లడానికి కార్యకర్తలు ప్రయత్నించినా రద్దీ మధ్యలో నుంచి వెళ్లడానికి వెంటనే సాధ్యపడలేదు. బాధితులను పైకెత్తిపట్టుకుని రద్దీలో అతికష్టంపై ముందుకు సాగారు. తర్వాత అంబులెన్స్‌ల్లో సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. ఘటనాస్థలికి మరికొన్ని అంబులెన్సులు రావడంతో వాటి ద్వారానూ బాధితులను తీసుకెళ్లారు. అయినప్పటికీ నిమిషాల వ్యవధిలో 38 ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. 50 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో 20 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కరూర్‌లోని ఆసుపత్రుల వద్ద మృతుల కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

**కరెంటు పోయిందా?**

తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని కొందరు, తమ అభిమాన నటుడైన విజయ్‌ను దగ్గర నుంచి చూడాలన్న ఆత్రుతతో కొందరు వేదిక వద్దకు దూసుకొచ్చేందుకు యత్నించారని మరికొందరు చెబుతున్నారు.

తమిళనాడులోని కరూర్‌లో సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో కిక్కిరిసిన జనం. తొక్కిసలాట జరిగింది ఇక్కడే..

**విచారణకు ఏకసభ్య కమిషన్..**

ఘటన గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందించారు. కరూర్ జిల్లా కలెక్టరుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల చికిత్స కోసం ఆసుపత్రులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఘటనాస్థలికి తక్షణం వెళ్లాలంటూ ఆ జిల్లాలో ఉన్న మాజీ మంత్రులు ఎమ్మార్ విజయభాస్కర్, సెంథిల్ బాలాజీలను, పొరుగు జిల్లా తిరుచ్చిలో ఉన్న పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్‌ను ఆదేశించారు. ఆ మేరకు వారు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ రాత్రి 9.30 గంటలకు చెన్నై నుంచి రైలు ద్వారా కరూర్ బయలుదేరారు. కరూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి కలెక్టరు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రుల్లోని క్షతగాత్రులను ఆదివారం ముఖ్యమంత్రి పరామర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు, ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడినవారికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం చేయనున్నట్లు సీఎం స్టాలిన్ ప్రకటించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంతాపం ప్రకటించారు.

# 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 దశల్లో.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 2 దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణకు రూ. 350 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించగా ఇందులో రూ.3.08 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 1,67,03,168 మంది గ్రామీణ ఓటర్లు ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.

**ముఖ్యాంశాలు ఇలా...**

రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ప్రత్యక్షంగా, 565 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు పరోక్షంగా ఎన్నికలు జరుగుతాయి. మొత్తం పంచాయతీల్లో వందశాతం ఎస్టీ లున్న పంచాయతీలు 1,248, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోనివి 1,289, ఇతర ప్రాంతాల్లోనివి 10,223. రాష్ట్రంలో 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు పార్టీలు తమ గుర్తులపై జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పాల్గొంటాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి.

**మహిళా ఓటర్లే ఎక్కువ**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 1,67,03,168 మంది ఓటర్లలో 85,36,770 మంది మహిళలు, 81,65,894 మంది పురుషులు.. 504 మంది ఇతరులు.

**సమస్యాత్మక కేంద్రాలు**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 31,377 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందులో 8,123 సమస్యాత్మక, 8,113 అతి సున్నిత, 515 అత్యంత సున్నితమైనవి. 1,12,720 పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో 19,774 సమస్యాత్మకం, 21,093 అతి సున్నిత, 2,324 అత్యంత సున్నితమైనవి.

**బ్యాలెట్ బాక్స్‌లు**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 37,652, పంచాయతీ ఎన్నికలకు 1,35,264 బ్యాలెట్ బాక్స్‌లు అవసరం కాగా 1,18,547 సిద్ధం చేశారు.

**ఎన్నికల సిబ్బంది**

జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 651 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు 2,337 మంది ఆర్వోలు, 2,340 మంది ఏఆర్‌వోలు, 39,533 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,58,725 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 4,956 మంది ఆర్వో మొదటి దశ, 14,407 మంది ఆర్వో రెండో దశ, 79,798 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,03,318 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు.

**ఎన్నికల దశలు ఇలా..**

పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో 41 మండలాల్లోని 1,098 చోట్ల జరుగుతాయి. ఇక్కడ 9,324 వార్డులున్నాయి. రెండో దశలో 272 మండలాల్లోని 5,910 గ్రామాల్లో నిర్వహిస్తారు. 52,190 వార్డులున్నాయి. మూడో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాల్లో చేపడతారు. ఇక్కడ 51,020 వార్డులున్నాయి.

మొదటి దశలో 290 జడ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీలు, రెండో దశలో 275 జడ్పీటీసీలు, 2,786 ఎంపీటీసీల్లో ఎన్నికలు జరుగుతాయి.

# మహోగ్ర మూసీ

మూసీ నది మహోగ్రరూపం దాల్చింది. 25 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్ఠస్థాయిలో ప్రవహించింది. దీంతో హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ పరిసరాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలో 10 కాలనీలు, అంబర్‌పేట్‌లో రెండు కాలనీలు నీట మునిగాయి. దాదాపు 2వేల ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఎంజీబీఎస్ వద్దనున్న కుడి, ఎడమ వంతెనలతోపాటు నార్సింగిలోని మంచిరేవుల కాజ్‌వే, చాదర్‌ఘాట్ లో లెవల్, మూసారంబాగ్, గౌరెల్లి వద్ద వంతెనలపై నుంచి నీరు ప్రవహించడంతో శనివారం రాకపోకలకు అంతరాయం తలెత్తింది. దీంతో హైదరాబాద్ నగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. మరోవైపు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారాయణపేట జిల్లాలో పెంకుల షెడ్డు కూలి బాలుడు చనిపోగా.. వనపర్తి జిల్లాలో కొట్టుకుపోతున్న వ్యక్తిని పోలీసులు రక్షించి ప్రాణాలను కాపాడారు.

**మూడు గంటల్లో ముంచెత్తి..**

గండిపేట(ఉస్మాన్‌సాగర్) జలాశయానికి 25 కిలోమీటర్ల ఎగువన శంకరపల్లి వద్ద ఉన్న వంతెనపై ఆరు దశాబ్దాల్లో ఎప్పుడూ పది అడుగులకు మించి వరద రాలేదు. శుక్రవారం రాత్రి ఈ వంతెన వద్ద పదహారున్నర అడుగుల ఎత్తులో వరద నీరు గండిపేటకు చేరుకుంది. 3-5గంటల వ్యవధిలోనే జలాశయం నిండిపోవడంతో రాత్రి 8 గంటలకు ఉస్మాన్‌సాగర్ అన్ని(15) గేట్లు 9 అడుగుల మేర ఎత్తి 35,600 క్యూసెక్కుల ప్రవాహం దిగువకు విడుదల చేశారు. ఆ వరద నగరానికి చేరే సరికి రాత్రి 11గంటల సమయమైంది. దీంతో అర్ధరాత్రి ఎంజీబీఎస్‌ను చుట్టుముట్టి నీరు లోపలికి ప్రవేశించింది. అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేయకపోవడంతో.. ఆస్తి నష్టం ఎక్కువగా జరిగింది. 24 గంటల్లో 2 టీఎంసీల నీరు వదిలినట్లు అంచనా. ఎంజీబీఎస్ ప్లాట్‌ఫాంల వరకు నీరు చేరడంతో లోపల ఉన్న జనం భయంతో బయటకు పరుగు తీశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ వద్ద వాగు పొంగిపొర్లింది. ఓ కారు వాగును దాటేందుకు ప్రయత్నిస్తూ ప్రవాహంలో చిక్కుకుపోగా.. స్థానికులు అందులోని వ్యక్తిని రక్షించారు.

మూసీ తన హద్దులను తాకుతూ ఉరకలెత్తడంతో.. లంగర్‌హౌస్ వద్దనున్న బాపూఘాట్ నీట మునిగింది.

పురానాపుల్ వద్ద నదిలో ఉన్న శివాలయంలో పూజారి, ముగ్గురు వ్యక్తులు చిక్కుకోగా.. హైడ్రా, పోలీసు సిబ్బంది వారిని రక్షించారు. నాగోల్ వద్ద వరద ప్రవాహం శిల్పారామం అంచును తాకింది. ఉప్పల్ భగాయత్ లేఅవుట్.. చెరువులా మారింది.

చాదర్‌ఘాట్ వద్ద వరదలో చిక్కుకుపోయిన రసూల్‌పుర కాలనీకి చెందిన నలుగురు వ్యక్తులు ఇంటిని ఖాళీ చేసేందుకు ససేమిరా అనడంతో.. జీహెచ్‌ఎంసీ అధికారులు వారికి డ్రోన్ సాయంతో ఆహారం అందించారు.

మూసానగర్, రసూల్‌పుర, వినాయకవీధి, శంకర్‌నగర్, పద్మాకాలనీ, తదితర ప్రాంతాల్లోని 1,460 మందికి 10 కేంద్రాల్లో పునరావాసం కల్పించి ఆహారం, తాగునీరు, ఇతర సౌకర్యాలను సమకూర్చినట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. శనివారం సాయంత్రానికి నదిలో వరద ఉద్ధృతి తగ్గడంతో.. రాత్రికి పరిస్థితి కొంత అదుపులోకి వచ్చింది.

పై నుంచి వస్తున్న వరదతో నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ రిజర్వాయర్ నీటిమట్టం భారీగా పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి రికార్డు స్థాయిలో 41,448 క్యూసెక్కుల ప్రవాహం వచ్చింది. అప్రమత్తమైన అధికారులు శనివారం ఉదయం ప్రాజెక్టు తొమ్మిది క్రస్టుగేట్లు ఎత్తి 44,671 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా 3.96 టీఎంసీల నీరు రిజర్వాయర్‌లో ఉంది.

**ఎటు చూసినా వరదే.. జలదిగ్బంధంలో ఎంజీబీఎస్**

**ఊరెళ్లేందుకు వచ్చి.. ఉసూరుమని!**

దసరా పండక్కి సొంతూళ్లకు వెళ్లేందుకు ఎంజీబీఎస్ చేరిన ప్రయాణికులను వరద ఉసూరుమనిపించింది. ప్రధాన ప్రవేశ మార్గంతోపాటు ఫ్లాట్‌ఫాంలు, అలైటింగ్ పాయింట్, పరిసర ప్రాంతాలన్నీ నీటిలో చిక్కుకున్నాయి. ఒక్క బస్సు కూడా అక్కడి నుంచి కదల్లేని పరిస్థితి. దీంతో కొన్ని సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ముందుగా రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులు కుటుంబసమేతంగా వచ్చి బస్సులు తాత్కాలికంగా రద్దైన విషయం తెలుసుకుని ఇళ్లకు తిరిగెళ్లారు. ఆర్టీసీ ప్రత్యామ్నాయంగా నగర శివారు ప్రాంతాల నుంచి బస్సుల్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

**సెలవులకు వచ్చి.. మృత్యుఒడికి**

మక్తల్ గ్రామీణం, మదనాపురం, న్యూస్‌టుడే: నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామానికి చెందిన జమున, సురేశ్ దంపతుల పెద్ద కుమారుడు ఆదిత్య(11) హైదరాబాద్‌లో అమ్మమ్మ వద్ద ఉంటూ ఐదో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చాడు. ఇంటి ముందు ఉన్న పెంకుల షెడ్డులో పిల్లలతో కలిసి ఆడుకుంటున్నాడు. ఈ షెడ్ రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని ఇనుప పైపులు బాలుడిపై పడటంతో అపస్మాకర స్థితిలోకి వెళ్లాడు. ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

# ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్: హరీశ్**

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా.. అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

**బాకీ కార్డులో ఏమున్నాయంటే..**

మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతల ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక



సెప్టెంబర్ 27 (సీ కే న్యూస్)చేగుంట / చేగుంట పట్టణ మాజీ సర్పంచ్, మంచి కట్ల శ్రీనివాస్ తన నూతన గృహ ప్రవేశానికి హాజర్ కావాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి వారినీ శాలువాతో సత్కరించారు, తిరిగి హరీష్ రావు, చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో, అంజిరెడ్డి రాజిరెడ్డి, డిష్ రాజు, యూత్ అధ్యక్షులు అన్నం రవి, రణం శ్రీను, విష్ణు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు,

## గ్రూప్ వన్ లో సత్తా చాటిన గోవిందాపురం (ఏ) గ్రామ వాసి

- రాష్ట్రంలో 92వ ర్యాంకుతో డీపీఓ' పోస్ట్ సాధించిన భాగం నిఖిల రామచంద్ర



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.బోనకల్ : మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామ వాసి, భాగం రాము, గీతాదేవి ల కుమార్తె(భాగం నారాయణరావు నిర్మలాదేవి మనవరాలు) భాగం నిఖిల గ్రూప్ వన్ లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) పోస్ట్ సాధించింది. మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది. పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి, విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది. నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90% మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది. దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు. గ్రామస్తులు, మండల అధికారులు అభినందనలు తెలిపారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని, యువకులు రిల్, సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు.ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. కామేపల్లి మండలం. పొన్నెకల్ వద్ద బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పొన్నెకల్ - కొత్తలింగాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, రఘునాధ పాలెం మండలం. రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకి పాపటపల్లి నుండి విఆర్ బంజర మధ్యలో ఉన్న బుగ్గవాగులో బ్రిడ్జి పై నుండి మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుంది, రాకపోకలు నిలిపి వేయడం జరిగిందన్నారు. అదేవిదంగా కారేపల్లి మండలం కమలాపురం నుండి కొత్తలింగాల వెళ్లే రోడ్ పై నుండి బుగ్గవాగు మూడు అడుగుల అదేవిదంగా తోడితలగూడెం నుండి చీమలపాడు వెళ్లే మార్గంలోని వంతెన పై నుండి రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తుంది ఈ నేపథ్యంలో తాత్కాలికంగా వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు.

## సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిపి స్థానాల రిజర్వేషన్ల ఖరార్

సెప్టెంబర్ (సి కే న్యూస్) చేగుంట :రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా పరిషత్,మరియు మండలం లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. సర్పంచ్, వార్డ్ మెంబెర్ ల స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించినట్లు, చేగుంట ఎంపీడీఓ చిన్న రెడ్డి తెలిపారు. శనివారం నాడు మండల సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలం లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం. ఈ రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లోతెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ
- తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పి. వెంకట్ రాంరెడ్డి

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 27:తాను నమ్మిన విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ బడుగు, బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి. వెంకట్ రాంరెడ్డి అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ...వారు తెలంగాణకు అందించిన సేవలను, చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, దేశస్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం నాటి తరాన్ని ఎంతో ప్రభావితం చేసిందని అన్నారు.

ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించిన బాపూజీ, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించి నిబద్ధత కలిగిన నేతగా చరిత్రలో నిలిచారని వెంకట్ రాంరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం



పట్టణ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు దొడ్డి రవీందర్, తాలూక కో కన్వీనర్ జాంగారి రవి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట జనార్ధన్ ,నేతలు వగ్గ కిషోర్ ,మదాసి కుర్వ సంఘం నేత సింధం విఠలయ్య, నేతలు రవి కుమార్ గౌడ్, మేకల వెంకటేష్, మల్లేష్,ఖాజా మోయిన్, పుల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాయిగూడెం గ్రామంలో స్వస్తి నారి ప్రోగ్రాం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 27. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ ప్రోగ్రాంను డాక్టర్ ఎం ఎల్ హెచ్ పి సీజును సమక్షంలో ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసినారు. దాదాపు 65 మంది వరకు ఇందులో గ్రామ ప్రజలు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకున్నారు. డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య నీకి సంబంధించిన ప్రోగ్రాములకు గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ ప్రోగ్రాం లో ఆశ వర్కర్ రాని అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు నేతలు సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, కాజాపాషా(కే పి)లను సన్మానించిన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు

**సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డిని సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు**





సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 27:షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులను కేశంపేట మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు సన్మానించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా సలహాదారులు లట్టుపల్లి మోహన్ రెడ్డి అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నుకోబడిన మరో సీనియర్ జర్నలిస్టు కేపీని వారు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫెడరేషన్ లో నాయకులు తమ వంతు బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేర్చి జిల్లాలోని తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టులకు అండగా నిలబడి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఈ ప్రాంతం నుండి సమాచార సేవలు ప్రజలకు అందిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ అందరికీ సహకరిస్తున్న మీడియా నేతలు ఫెడరేషన్ లో మంచి గుర్తింపు సాధించడం ఈ ప్రాంతానికి వన్నెతెచ్చిందని వారు పేర్కొన్నారు. మోహన్ రెడ్డిని సన్మానించిన వారిలో రెడ్డి సేవాసమితి నాయకులు గుర్రం రవీందర్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, అరుంధతి, వెంకటరామ్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తోకల దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు..



సెప్టెంబర్ 27 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. శనివారం కురిసిన భారీ వర్షానికి మనూర్ మండలం మైకోడ్ లో వాగు ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది. వాగు నీళ్లు అత్యధికంగా రోడ్డు పైకి రావడంతో తారి కనిపించనంత పెద్ద ఎత్తున వరద నీళ్లు చేరుకున్నాయి. పంట పొలాలలో నీళ్లు చేరుకుని కనీసం పంట ఆనవాళ్లు కలిసించకుండా పోయాయి. వాగును చూసేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చారు. చుట్టుపక్కల ఉన్న చెట్లు విరిగి వాగులో కొట్టుకుపోయాయి. ఇంత పెద్ద వర్షం ఈ వరకు చూడలేదని అక్కడి ప్రజలు ఉంటున్నారు.

సెప్టెంబర్ 27 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.



సంగారెడ్డి జిల్లా:-నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అందరూ కలసి బతుకమ్మను సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని తెలిపారు. పూలతో నింపిన బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ, ఆనందంగా ఆడిపాడుతూ వేడుకలను సంప్రదాయబద్ధంగా కొనసాగించారు.బతుకమ్మ పండుగతో స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతుందని, మహిళల ఆరాధనలో ప్రత్యేక స్థానం ఉన్న ఈ పండుగను ప్రతీ ఏటా ఉత్సాహంగా నిర్వహిస్తామని వైద్యులు, సిబ్బంది పేర్కొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో కనకదుర్గమ్మ.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచలోని గడివి సెంటర్ వద్ద. దాతకీర్తిశేషులు తాత వెంకటేశ్వరరావు దంపతులు అందించిన కనకదుర్గమ్మ తల్లి త్రిపుర సుందరి దేవి అలంకారంలో కనిపించారు . పురోహితులు దాములూరి వెంకటేశ్వర శర్మ, దాములూరి నాగబాబు పూజా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుఅంబటి శాంతయ్య, ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, గ్రామ పెద్దలుఅంబటి సైదేశ్వర్ రావు,ఏటుకూరి రవి మునుకుంట్ల సుబ్బారావు, అంబటి లచ్చయ్య,సామినేని బాబురావు,తాతా శ్రీనివాసరావు,కొమ్మినేని బాబు,వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి పొన్నం రామారావు నిర్వహణ కమిటీ సభ్యులు ఆలస్యం వెంకట్రావు, బండి అనిల్ కుమార్, పాపినేని అవినాష్, పొన్నం అభిరామ్, ఆలస్యం నరసయ్య, ఆలస్యం రామారావు ,కిలారి తరుణ్ ,అభిలాష్ , నెల్లూరిసురేష్ ,బండి గౌతమ్, ,ఆలస్యం సుధాకర్, అంబటి సాకేత్, ,వల్లభి గోవిందరావు , రౌతు నరేష్, కాసరగడ్డ బంటి ,ఆలస్యం రవి ,ఆలస్యం నరసయ్య, డాక్టర్ మురళి, తన్నీరు విక్కి, నేతివెంకటనరసయ్య ,ఆలస్యం కృష్ణ కాంత్ పాల్గొన్నారు.పీటలపై మైలవరపు లింగయ్యదంపతులు, ఆత్మకూరి నాగేశ్వరరావుదంపతులు, ఆలస్యం నవీన్ దంపతులు,ఆలస్యం సందీప్ దంపతులు కూర్చున్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం.





సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని నాగులవంచ బైపాస్ రోడ్ దగ్గర ఉన్న ప్లాట్స్ లో ఉన్న కనకదుర్గమ్మ గుడి దగ్గర కనకదుర్గమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. పురోహితులు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి ,రాళ్ల బండి అరుణ్ కుమార్ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు .కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆలస్యం నాగమణి, అనగాని సీత, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల నాగరత్నం, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య ,ఆలస్యం శ్రీనివాసరావు ,నిర్వాహన కమిటీ సభ్యులు నిర్వహణ కమిటీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు,ఇమ్మడి కాశయ్య, తాతా మోహన్ రావు ,తాతవెంకటి,మునుకుంట్లలాల్ బహదూర్ శాస్త్రి, అనగాని రామారావు,అమరబోయిన పుల్లయ్య , గుడ్ల సాయి గణేష్, పరస గాని నాగేశ్వరరావు ,మద్దినేని శ్రీనివాసరావు,ఆలస్యం ఘన,కందిమల్ల రామారావు, కందిమల్ల రవి, కందిమల్ల లక్ష్మణ్,అనగాని వీరయ్య మరియు కనకదుర్గమ్మ భక్త బృందం పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులలో భాగంగా అన్న ప్రసాద దాత, మాజి ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేష్




**సెప్టెంబర్ 27 ( సీ కే న్యూస్ ) చేగుంట /** చేగుంట మండల్ వడియారం గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద దుర్గామాత హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మా వడియారం గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి దుర్గామాతను పూజించడం జరుగుతున్నది. దసరా రోజు అంగరంగ వైభవంగా మేము దసరా చేసుకుంటాము ఇక్కడ రావణాసురుని దహనం జరుగుతున్నది అని అన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని ఆ దుర్గాదేవి మన గ్రామాన్ని మన ప్రజలను అందరినీ చల్లగా చూడాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బక్కి లక్ష్మీ రమేష్ తో పాటు దుర్గామాత హనుమాన్ ఉత్సవ సమితిసభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# పల్లెపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారికి ఘనంగా,డప్పు చప్పుళ్ల ,కోలాటాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి ,పాలు పొంగించారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా బీర్ల అయిలయ్య గారు ఆ కుటుంబానికి అందజేశారు.

# కేటీఆర్ ని కలిసిన కాంపెల్లి కనకేష్ పటేల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 27,**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు లతో కలిసి పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ హైదరాబాద్ బిఆర్ఎస్ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు ని కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కాంపెల్లి కనకేష్ పటేల్ తో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని రైతులు అరిగోశ పడుతున్నారని మీ ప్రాంతంలో రైతులకు సరిపడా యూరియా అందుతుందా అని, రైతులకు యూరియా సరిపడా అందకపోతే వారి తరపున యూరియా కేంద్రాల వద్ద అధికారులను నిలదీయాలని, రైతులకు అండగా నిలబడాలి అని, మీ ప్రాంతంలోని రైతులకి రుణమాఫీ ఎంత మేరకు జరిగింది అని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మీ మండలంలో ఎంపీపీని అలాగే జడ్పిటిసి ని గెలిపించుకుని జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ పీఠం కైవసం చేసుకోవడాని కి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు చెప్పినటువంటి 6 గ్యారంటీలు 420 హామీలపై కాంగ్రెస్ పార్టీ వారిని నిలదీస్తూ ప్రజల్లోకి వెళ్లి వారు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే వరకు ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేయాలని అన్నారు. కాంపెల్లి కనకేష్ పటేల్ తోపాటు కేటీఆర్ ని గోవాడ గుణ చరిత్ కూరెల్లి మురళీ మోహన్ తదితరులు కలిశారు.

# కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆరవ అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరిగా దర్శనం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూరు మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ గా దర్శనం ఇచ్చారు ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు పూజలు జరిపించారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





## టీజేఎంయూ యూనియన్ స్టేట్ ఈసీ మెంబర్ గా సామల ప్రవీణ్ ఎంపిక.

**గురువు లేని విద్య గుడ్డివారితో సమానం**

**ఈసీ మెంబర్ ప్రవీణ్ సామల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26,**తెలంగాణ జర్నలిస్టులు మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాలతో తెలంగాణ స్టేట్ టీజేఎంయూ యూనియన్ ఈ సి మెంబర్ గా సామల ప్రవీణ్ ని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఒకే స్టేట్ యూనియన్ లో సభ్యుడుగా ఉంటూ మండల స్థాయి నుంచి, జిల్లా స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి, మూడు జిల్లాల ఇన్చార్జిగా యూనియన్ నియమ నిబంధనలతో పనిచేసే ఇప్పుడు తెలంగాణ స్టేట్ ఈసీ మెంబర్గా సామల ప్రవీణ్ గారు ఎంపికైనందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ యూనియన్ విధానాలు తెలుసుకొని ప్రతి జర్నలిస్టులకి సహాయ, సహకారాలు అందిస్తూ అందరూ ముందుకు సాగాలని ప్రతి సభ్యులను తెలిపారు. అనంతరం నూతన ఈసీ నెంబర్ ప్రవీణ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులకు తన తోటి యూనియన్ లో పనిచేసిన ప్రతి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. గురువు లేని విద్య గుడ్డివారితో సమానమని జర్నలిజం లో తనకు గురువులుగా ప్రభాకర్ గారు ఉంటూ అనేక విషయాల్లో ధైర్యం నింపుతూ ముందుకు నడిపించారని, ఇక మునుముందు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కృషిలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గారి ఆదేశాల ప్రకారం తను నడిచినందుకు ఈ రోజు ఈసీ మెంబర్గా ఎంపికైనట్టు ప్రవీణ్ గారు స్పష్టం చేశారు. ఇప్పుడు ఉన్న జిల్లాలే కాక రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాలో కూడా తన వంతుగా యూనియన్ ఎదుగుదలకు సభ్యులకోసం కృషి చేస్తాని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఏ పదవులో ఉన్న వారికి, సభ్యులకైన జర్నలిజంలో ఎటువంటి సమస్య వస్తే కచ్చితంగా అతను అండగా ఉంటానని అన్నారు.

## గ్రూప్ వన్ ర్యాంక్ తల్లి పారిశుద్ధ్య కార్మికురాలు.. కుమారుడు డిప్యూటీ కలెక్టర్

**దుర్భర పేదరికాన్ని ఓడించి విజేతగా నిలిచిన మురళి**




**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం కార్పొరేషన్, మూడేళ్ల ప్రాయంలోనే తండ్రి అనారోగ్యంతో చనిపోయారు. తల్లేమో పారిశుద్ధ్య కార్మికులు. ఆమె అనారోగ్యం పాలైతే ఖర్చుల కోసం ఉన్న ఇంటినీ అమ్మేశారు. ఇలాంటి కఠిన పరిస్థితులు, దుర్భర పేదరికాన్ని అనుభవించినా.. ఆ యువకుడు తనపై తాను నమ్మకం కోల్పోలేదు. చదువే ఆయుధంగా మార్చుకొని కొలువుల పంట పండించారు. ఆఖరికి రాష్ట్రంలోనే అత్యున్నత సర్వీసు సాధించారు. ఖమ్మం నగరం యూపీహెచ్ కాలనీకి చెందిన మురళి గ్రూప్-1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్గా ఎంపికయ్యారు. ఆటో డ్రైవర్గా పనిచేసే ఆయన తండ్రి తన చిన్నతనంలోనే చనిపోయారు. కుటుంబ పోషణ కోసం తల్లి ఖమ్మం పురపాలకంలో ఒప్పంద కార్మికురాలిగా చేసేవారు.కుటుంబ పరిస్థితి నేపథ్యంలో మురళి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ.. అంతా క్రైస్తవ మైనారిటీ విద్యాలయాల్లో ఉచితంగా చదువుకున్నారు. దూరవిద్యలో ఎంబీఏ పూర్తి చేశారు. ఈ క్రమంలో తల్లి తీవ్ర అనారోగ్యం పాలవటంతో చికిత్స కోసం ఉన్న ఇంటినీ అమ్మేశారు. ఆ సమయంలో అయినవారెవరూ ఆదుకోలేదు. ఎలాగైనా ఉన్నత శిఖరాలు అందుకోవాలని ప్రభుత్వ కొలువే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2018 నుంచి ఉద్యోగ విజయాలు సాధిస్తూ వస్తున్నారు. 2018లో టీజీఎస్పీ స్పెషల్ కానిస్టేబుల్గా, 2020లో సివిల్ కానిస్టేబుల్గా ఎంపికయ్యారు. 2024లో టీజీపీఎస్సీ గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అకౌంటెంట్ కొలువు సాధించారు. ఖమ్మం నగరపాలక సంస్థలో పని చేస్తూనే గ్రూప్-1కు ప్రిపేర్ అయ్యారు. తాజాగా ప్రకటించిన ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్గా ఎంపికయ్యారు.

# పాలేరు లో వేల మంది తో లంబాడీల ఘర్జన శాంతియుత ర్యాలీ నిర్వహిస్తాం



**లంబాడి నాయకులు జర్పుల బాలాజీ నాయక్**

**సి కె న్యూస్ ప్రతినిధి:**రాష్ట్రంలో లంబాడీల పై జరుగుతున్న వివక్షత మరియు లంబాడీలను ఎస్ టి జాబితా నుంచి తీసివేయలని జరుగుతున్న కుట్రను తిప్పికొట్టేవిదంగా పాలేరు నియోజకవర్గంలో వేల మంది తో శాంతియూత ర్యాలీ నిర్వహిస్తామని లంబాడి నాయకులు మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ అన్నారు . పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో పర్యటించి శాంతియూత ర్యాలీ జయప్రదం కొరకు కృషి చేస్తానని నియోజకవర్గ లంబాడీ లతో లంబడి కులసంఘ రాష్ట్ర నాయకులు కూడా పాల్గొంటారన్నారు
జె. బాలాజీ నాయక్, వి. రాంమూర్తి నాయక్, టి. శ్రీను, గోపి, జి. వీరు, వి. ప్రసాద్, బి. కోటేశ్వరరావు, బి. రాంమూర్తి, జె. కుమార్, బి. కిషన్, వై. రాజ, టి. పంతులు, బి. లాలు, బి. జగన్, బి. వెంకన్న, జె, నాగేష్, నాగరాజు, జి, వెంకన్న, బి. నెహ్రు, బి.దీప్లా, వి నంద్య, వి నాగ, జె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండ బిచింతకాని మండలాలకు మత్కపల్లి

- నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీకి చైర్మన్ గా అంబటి వెంకటేశ్వరరావు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**ముదిగొండ, చింతకాని మండలాలకు చెందిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి మత్కేపల్లి, చైర్మన్గా అంబటి వెంకటేశ్వరరావు నియమితులైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.
మాకు ఈ అవకాశాన్ని కలిపించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు , రైతుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తామని అంబటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు.ద

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు దారావత్ కమలమ్మఇంటికి

**దర్వాజాఎత్తే కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని మండలం గాంధీ నగర్ గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ధరావత్ కమలమ్మ ఇంటికి దర్వాజా ఎత్తే కార్యక్రమం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్ చింతకాని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మైనార్టీ నాయకులు ఎస్కే ఖాన్ సుతా రి మేస్త్రి తురక రాంబాబు చల్ల వెంకటేశ్వర్లు ధరావత్ ఆదిశంకర్ ధరావత్ నాగరాజు ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

# రామకృష్ణాపురం లోఇందిరమ్మ ఇళ్లును పరిశీలించిన హౌసింగ్ ఏఈ




**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య** :చింతకానిమండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ సుప్రియ.అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు తెలియజేసి, పలు సూచనలు,సలహాలు చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నల్లగట్ల మురళి గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మా తండా లో మా రాజ్యానికి ఐదు సంవత్సరాలలో పాడే కట్టిన కాంగ్రెస్

**యాభై శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న స్థానిక సంస్థల యూనిట్ లను గిరిజనులకే కేటాయించాలి - జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఇరవై సంవత్సరాల లంబాడీల సుదీర్ఘ పోరాటం తరువాత మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర శేఖర్ గిరిజన ఆవాసాలను పంచాయతీ లను చేయడమా జరిగింది, చేసిన సంతోషం ఐదు సంవత్సరాలు తిరగకుండానే 90 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న తండా పంచాయతీ లను సర్పంచ్ ఎన్నికలలో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక తీవ్రముగా తప్పు పడుతున్నది.

యాభై శాతం కంటే ఎక్కువగా జనాభా ఉన్న పంచాయతీ లను ప్రజాస్వామ్య బద్దంగా గిరిజనులకు గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగింది.

రూరల్ జనాభా ఎక్కువ ఉన్న గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలు అయిన జడ్పీటీసీ లలో, జెడ్పీ చైర్మన్ లలో, ఎంపీటీసీ లలో, ఎంపీపీ లలో, సర్పంచ్ లలో, ఉప సర్పంచ్ లలో , వార్డు మెంబర్ లలో రిజర్వేషన్లు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వెలువడిన రిజర్వేషన్ కేటాయింపులను చూస్తే అర్థం ఔతుంది అని ధ్వజం ఎత్తారు.

జరిగిన తప్పును వారం లోగా సరి దిద్దు కొని యాభై శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న సీట్లను గిరిజనులకు కేటాయించాలని అలాగే, ఇతర స్థానాల్లో పది శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని లంబాడీల ఐక్య వేదిక



ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఇటు మున్సిపల్ ఎలక్షన్స్ లలో, కార్పొరేషన్ ఎలక్షన్ లలో, అలాగే జిహెచ్ఎంసి ఎన్నికలో కూడా ఇక్కడ జనాభా తక్కువ ఉంది అని మమల్ని విస్మరించి ఇవ్వాళ రూరల్ ప్రాంతాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మా పై కుట్ర చేయడాన్ని తీవ్రముగా ఖండిస్తున్నాం అని చెప్పారు.

# కనకదుర్గమ్మ ఆశీస్సులు రాష్ట్రం పై ఉండాలి ఎమ్మెల్యే పరిటాల సునీత

- రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలి.
- దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న పరిటాల సునీత.



**విజయవాడ, సీ కే న్యూస్ ప్రతినిధి,**కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరుకున్నారు. ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. శనివారం తెల్లవారు జామున ఎమ్మెల్యే సునీత సన్నిహితులతో కలసి ఆలయానికి వెళ్లగా అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కల్గిందన్నారు. 6 వ రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించు కోవడం సంతోషంగా ఉందన్నారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నానన్నారు.

# నూతనంగా నియమాకమైన సమన్వయ కర్తలను సత్కరించిన పయిల



**సీ కే న్యూస్ ప్రతినిధి,**జిల్లా వై.సి.పి పార్టీ లో ఇటీవల నూతనంగా నియమాకమైన యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, వైసిపి పొలిటికల్ అడ్వైజర్(పిఏసి) కమిటీ సభ్యుడు, అరకు పార్లమెంట్ అబ్జర్వర్ బొడ్డడ ప్రసాద్ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కార్యాలయంలో దుశ్శాలువ తో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలియజేసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు పయిల శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బొడ్డేపల్లి హేమంత్, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వర్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న కలెక్టర్, ఆర్డీఓ దంపతులు



**సీ కే న్యూస్ ప్రతినిధి,**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా శనివారం నవరాత్రి సందర్భంగా

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఆర్డీవో షేక్ అయేషా దంపతులు అమ్మవారి దర్శనం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ మండపంలో మన్య పాశుపతా అభిషేకం, మన్య హెూమం అన్నదానం విరాళంలు అట్లూరి లజపతిరామ్ నాగజ్యోతి దంపతులు, మధు నూరి రవణ రాజు సాయి కుమారి దంపతులు, అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కే ఎల్ సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు)ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల పై అవగాహన



**సీ కే న్యూస్ ప్రతినిధి,**మండలంలో పశు సంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ, వెలుగు, డిఆర్డిఏ శాఖ సంయుక్త సమావేశం నిర్వహించడమైనది. శనివారం పశుసంవర్ధక శాఖ, వెలుగు–డిఆర్డిఏ శాఖ, గ్రామ సంస్థ సహాయకులు (విఓఎ లు), కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు (సీసీ లు), ఎఫ్పిఓ ప్రతినిధులు సమక్షంలో కన్వర్జెన్స్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. సమావేశంలో

డా.రామకృష్ణ కీర్తి మాట్లాడుతూ ఒక్క పాడి పశువుతో జీవనోపాధి సాగిస్తున్న రైతులకు రెండవ పశువు కొనుగోలు పై అవగాహన కల్పించారు. పాల ఉత్పత్తి నిరంతరంగా కొనసాగించేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులు రెండవ పాడి పశువును కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తోందని దీని ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగి, వారి జీవన స్థాయిలో మరింత ఎదుగుదలను మెరుగుదల వస్తుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేసే ప్రతి పశువు ప్రక్క జిల్లాలలో ఉన్న సంతల నుండి మాత్రమే కొనుగోలు చేసి వారు కొనుగోలు చేసిన పశువులకు ప్రమాద భారిన పడకుండా బీమాను తప్పకుండా చేసుకోవాలని నిర్దేశిస్తూ, దీనివలన వలన పాడి రైతులు ఎవరూ నష్టాలబారిన పడకుండా కాపాడటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేసారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. అదనంగా, రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం(పీకేసీసీ) వలన లాభాలు, ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. ఈ పథకంలో రైతులు1,60,000 వరకు అతి తక్కువ వడ్డీ రేటుతో, ఎలాంటి భరోసా అవసరం లేకుండా రుణం పొందవచ్చు అని, సమీపం లోని బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన రైతులు, రైతు సేవా కేంద్రాలలో పనిచేస్తున్న పశుసంవర్ధక సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు. ఈ రుణాలను పాడి పశువుల సంరక్షణ, డెయిరీ పరికరాలు, పశువుల దాణా, డెయిరీకి అవసరమైన సామగ్రి కొనుగోలు కోసం వినియోగించు కోవచ్చు. ఈ అవకాశాన్ని రైతులు తప్పక ఉపయోగించు కోవాలని సూచించారు. ప్రస్తుతం తమ బ్యాంక్ ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు పొందుతున్న రైతులందరూ ఈ పథకానికి ప్రత్యేకంగా అర్హులు అని వివరించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న 4 నెలల వయసు పై బడిన అన్ని పశువులకు వాక్సినేషన్ కార్యక్రమం సెప్టెంబరు నెల 15 వ తారీఖు నుండి అక్టోబర్ నెల 30వ తారీఖు వరకు జరుగుతున్నది అని మండలం లోని పాడి రైతులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవలసినది గా డా.రామకృష్ణ కీర్తి విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశానికి వాడచీపురుపల్లి వెటర్నరీ డాక్టర్ సురేష్ కుమార్, లంకలపాలెం వెటర్నరీ డాక్టర్ డా .అనూష, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, సహాయకులు, వెలుగు శాఖ ఏపీఎం రంగారావు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్ దంపతులు



**సీ కే న్యూస్ ప్రతినిధి,**లక్ష్మీదేవి పేటలో వేంచేసి ఉన్న కనక దుర్గ అంబికా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సింహ వాహనం పై ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి పల్లకి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి పల్లకి మోసారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ దసరా నవరాత్రుల్లో భక్తులందరూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ ని సాలువతో ఘనంగా సత్కరించారు.

# ప్రపంచంలో 80 శాతం సమస్యలు వారి వల్లే ట్రంప్ పై ఒబామా ఫైర్




**సీ కే న్యూస్ ప్రతినిధి,**అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాల్లో ఉన్న సమస్యల్లో 80 శాతం వృద్ధ నేతల వల్లే జరుగుతున్నాయని అన్నారు. అధికారంలో వేలాడుతూ ప్రతి సమస్య లోనూ తల దూర్చుతున్నారని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను ఉద్దేశించి చేసినట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు, డెమోక్రాట్స్ నేత బరాక్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాల సమస్యలకు 80 శాతం ప్రస్తుతం ఉన్న వృద్ధ నేతలు, వారి నిర్ణయాలే కారణం అని బాంబ్ పేల్చారు. ఆ నేతలు అధికారాన్ని పట్టుకుని వేలాడటం వల్లే ప్రపంచంలో అశాంతి పెరిగిపోయిందన్నారు. పిరమిడ్లను నిర్మించి వాటి పైనా తమ పేర్లను చెక్కించుకుంటున్నారని మండిపడ్డారు. అయితే ప్రస్తుతం ట్రంప్ వయసు 77 ఏళ్లు కావడంతో ట్రంప్ ను ఉద్దేశించే ఒబామా ఈ వ్యాఖ్యలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. లండన్ లోని ఓ కార్యక్రమానికి హాజరైన ఒబామా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. 80 శాతం ప్రపంచ దేశాల సమస్యలు వృద్ధ నేతల వల్లనే జరుగుతున్నాయి. ప్రతిదాని పైనా వారి పేర్లు రాసుకుంటున్నారు. పిరమిడ్స్ నిర్మించి వాటి పైనా పేర్లు రాసుకుంటున్నారు అని ఒబామా చెప్పుకొచ్చారు. బ్రిటిష్ చరిత్రకారుడు డేవిడ్ ఒలుసొగాతో జరిగిన సంభాషణలో ఆయన ఈ కీలక కామెంట్స్ చేశారు. 2008 నుంచి 2017 వరకు అమెరికా అధ్యక్షుడిగా పని చేసిన ఒబామా 2019 లోనూ ఇలాంటి కామెంట్స్ చేశారు.

# కృష్ణ మిల్క్ యూనియన్ లో అక్రమాల పై చర్యలు తీసుకోండి అసెంబ్లీలో యార్లగడ్డ

**పురావాస్తుశాఖ ఆధ్వర్యం లోని శైవ ఆలయాల్లో నిత్య అభిషేకాలు చేయాలి**



**సీ కే న్యూస్ ప్రతినిధి,:**కృష్ణ మిల్క్ యూనియన్ లో జరుగుతున్న అక్రమాల పై తక్షణమే విచారణ జరిపి అక్రమార్కు లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా శనివారం పలు అంశాల పై అసెంబ్లీలో యార్లగడ్డ మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీ మ్యాక్స్ చట్టం ప్రకారం పలు డివిజన్లుగా పనిచేస్తుందని, కృష్ణా జిల్లాలో కృష్ణా మిల్క్ యూనియన్ గా సహకార రంగంలో ఉన్నట్లు వివరించారు. కృష్ణా మిల్క్ యూనియన్ దాణా కర్మాగారం నిర్మించేందుకు బాపులపాడు మండలం వీరవల్లి లో పొలం కొనుగోలు చేయగా అక్కడ పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీ నిర్మించారని తెలిపారు. ఇక్కడ భూమి కొనుగోలులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని యార్లగడ్డ సభ దృష్టికి తెచ్చారు. 2019లో ఎన్నికల ఫలితాలు వెలువడే ఒకరోజు ముందు యూనియన్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి తనకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని, తాను పాలపార్టీగా ప్రకటించుకుంటూ వైసిపి నాయకులు, కార్యకర్తలకు కంపెనీలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వటమే కాకుండా పాల బూత్ లు సైతం వైసీపీ వాళ్లకే ఇచ్చారని ఆరోపించారు. మొన్నటి వరకు పాల పార్టీ అంటూ వైసిపి వాళ్ళకి పెద్దపీట వేసిన చైర్మన్ టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే తాను టిడిపి అంటూ ప్రకటించుకోవటం శోచనీయమన్నారు. పాలపార్టీ అంటూ వైసీపీతో అంటకాగిన చైర్మన్ ప్రభుత్వం మారిన వెంటనే టిడిపి ఎలా అవుతాడంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2024 లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గంలో ముగ్గురు సభ్యులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిని ఏకపక్షంగా, నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో నియమించారని తెలిపారు. జరుగుతున్న అక్రమాలన్నిటి పై ఆరు నెలల క్రితమే పూర్తి ఆధారాలు అందజేశానని, ఇంతవరకు విచారణకు జరపకపోవటం సరికాదన్నారు. 13 నెలలపాటు డీసీసీబీ చైర్మన్ గా పనిచేసిన తాను డిసిసిబిలో జరుగుతున్న అక్రమాల పై విచారణ జరపాలని శాసనసభ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరిన సంగతి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేశారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధుల పైనా, ప్రభుత్వం పైనా ఉందని కృష్ణ మిల్క్ యూనియన్ తన నియోజకవర్గం పరిధిలో ఉంది కనుక తాను మాట్లాడాల్సి వస్తుందని యార్లగడ్డ వివరించారు. తాను చేస్తున్న ఆరోపణల పై తక్షణమే విచారణ జరపాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రం లోని పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న ద్రాక్షారామం, భీమేశ్వరాలయం, గుడిమల్లం తదితర శైవ ఆలయాల్లో అనునిత్యం పంచామృత అభిషేకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఈ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. దీనికి జవాబుగా చర్యలు తీసుకుంటాం అని సమాధానం ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు. కృష్ణ మిల్క్ యూనియన్ అక్రమాల పై యార్లగడ్డ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ సదరు ఆరోపణల పై విచారణ జరుగుతుందని నివేదిక అందిన వెంటనే బాధ్యుల పై చర్యలు తీసుకుంటామని అచ్చం నాయుడు శాసనసభలో ప్రకటించారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రశ్నలేదని మంత్రి స్పష్టం చేశారు.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

# పన్ను తీసేస్తే కంటికి దెబ్బా?

పళ్లు తొలగిస్తే కళ్లు దెబ్బతింటాయనీ, చూపు తగ్గుతుందనీ చాలామంది నమ్ముతుంటారు. నాడులకు, మెదడుకు నష్టం కలుగుతుందని భావిస్తుంటారు. ఇది పూర్తిగా అపోహే. పంటికి, కంటికి ఎలాంటి సంబంధమూ లేదు. కింది పళ్లు కావొచ్చు, పై పళ్లు కావొచ్చు.. వేటిని తొలగించినా కళ్లకు గానీ ఇతర అవయవాలకు గానీ ఎలాంటి నష్టమూ కలగదు. పిల్లల్లో దంతాల అమరికను సరిచేయటానికి క్లిప్స్ వేసే సమయంలో ఎగుడు దిగుడుగా ఉన్నవాటిని కొన్నిసార్లు తొలగిస్తుంటారు కూడా. వీరిలో ఎవరికీ చూపు తగ్గిన ఉదంతాలు లేవు. కంటికి ఇబ్బంది కలిగినట్టు ఎక్కడా రిపోర్టు కాలేదు. పళ్లు, కళ్లు, ముఖంలోని నాడులు అన్నీ దగ్గరదగ్గరగా ఉండటం వల్ల పన్ను తీసేస్తే చూపు దెబ్బతింటుందనే అపోహ మొదలై ఉండొచ్చు. నిజానికి చూపును నియంత్రించే దృశ్యనాడి.. దంతాలకు, దవడలకు వెళ్లే నాడులు చాలా దూరంలో ఉంటాయి. ఇవి రెండూ పరస్పరం సమాచారమేమీ ఇచ్చిపుచ్చుకోవు. దంతాలను తొలగించినా వీటికి వచ్చిన ఇబ్బందేమీ లేదు. ఇక రక్తనాళాల విషయానికి వస్తే- నోరు, ముఖంలోని రక్తనాళాలు.. కంటి రక్తనాళాలు రెండూ వేటికవే ప్రత్యేకం. దంత చికిత్సలతో కొన్నిసార్లు ముఖం చుట్టూ ఉబ్బినా కళ్లకు రక్తాన్ని ప్రసారం చేసే నాళాలకు ఎలాంటి ఆటంకం కలగదు. అందువల్ల చూపునకు ఎలాంటి ప్రమాదమూ వాటిల్లదు. పళ్లకు, కళ్లకు మధ్య గాలిగదులు (సైనస్) ఉంటాయి. ఒకవేళ పన్ను తొలగించినప్పుడు ఏదైనా ఇన్‌ఫెక్షన్ తలెత్తితే అది తీవ్రమై గాలిగదులకు చేరుకోవచ్చు. అయినా కూడా అదేమీ కంటి కుహరానికి చేరుకోదు. ఇది చాలా పగడ్బందీగా, సురక్షితంగా ఉంటుంది. కాబట్టి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. ఒకవేళ జ్ఞానదంతాలను తొలగించేటప్పుడు మత్తుమందు ఇచ్చే క్రమంలో సూది ఎప్పుడైనా నాడులకు తగిలితే తాత్కాలికంగా ముఖం మొద్దుబారినట్టు అనిపించొచ్చు. దీని మూలంగా కళ్లకు ఇబ్బంది కలుగుతున్నట్టు రుజువు కాలేదు. నిజానికి పళ్లు తొలగించుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ అవసరమైనప్పుడు తప్పదు. లేనిపోని అపోహలతో ఆలస్యం చేస్తే దంత ఇన్‌ఫెక్షన్ తీవ్రమై, చీము పట్టి చిగుళ్లు దెబ్బతినే ప్రమాదముందని గుర్తించాలి. ఏవైనా సందేహాలుంటే దంత వైద్యులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలే తప్ప అపోహలతో వెనకా ముందూ ఆడుతూ తాత్సారం చేయరాదు.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.



నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు

# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.


**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# పరదాలు తొలగిస్తూ అందాలు వల్లిస్తున్న ప్రణీతా సుభాష్!



అవకాశం దొరికితే చాలు అభిమానులకు చేరువ అవ్వడానికి హీరోయిన్స్ ఏ ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నారనే చెప్పాలి. ముఖ్యంగా సమయం, సందర్భం ఏదైనా సరే తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. ఈమధ్య కాలంలో ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ లో కూడా అత్యధిక ఫాలోవర్స్ ఉన్న వారికే దర్శక నిర్మాతలు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఇటు ఫాలోవర్స్ ను కూడా పెంచుకునే పనిలో పడ్డారు సినీ భామలు. అంతేకాదు సోషల్ మీడియా ద్వారానే కాకుండా ప్రత్యక్షంగా కూడా పబ్లిక్ లో కనిపించి అందరిని అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎక్కడ అవార్డు ఫంక్షన్ జరిగినా.. ఏదైనా సినిమా ఈవెంట్ ఉన్నా అక్కడికి వెళ్ళి స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మరో అందాల తార ప్రణీత సుభాష్ కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా దుబాయ్ వేదికగా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుక చాలా ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రెడ్ కార్పెట్ పై నడవడానికి ప్రణీత సుభాష్ మరింత అందంగా ముస్తాబయింది. అందులో భాగంగానే తాజాగా డీప్ వీ నెక్ కలిగిన క్రిస్టల్ బాడీ కాన్ డ్రెస్ ధరించి తన అందాలతో మరొకసారి అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. పరదాలను జరుపుతూ అందాలను వల్లిస్తున్న ఈ ముద్దుగుమ్మ ఫోటోలకు ఫాలోవర్స్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా వీపు అందాలు చూపెడుతూ అభిమానులను మరింత హీటెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ప్రణీత సుభాష్ ధరించిన ఈ ట్రెండీ అవుట్ ఫిట్ అభిమానులలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది అని చెప్పవచ్చు. ప్రణీత సినిమా జీవితం విషయానికి వస్తే.. తొలిసారి తనీష్ హీరోగా వచ్చిన 'ఏం పిల్లో ఏం పిల్లడో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత పలు చిత్రాలలో నటించిన ఈమె పవన్ కళ్యాణ్ – సమంత కాంబినేషన్లో వచ్చిన 'అత్తారింటికి దారేది' సినిమాతో మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. బావ, పాండవులు పాండవులు తుమ్మెద వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ 2018 లో చివరిగా హలో గురు ప్రేమకోసమే అనే సినిమాలో నటించి ఇండస్ట్రీకి దూరమైంది. 2021లో ప్రముఖ వ్యాపారవేత్త నితిన్ రాజుతో ఏడడుగులు వేసిన ఈమె బెంగళూరులోనే సెటిల్ అయిపోయింది. 2022లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఈమె.. మళ్లీ ఒక మగ బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఇలా ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ ఈమె అందం విషయంలో ఏమాత్రం లోటు కనిపించడం లేదు అనడంలో సందేహం లేదు. ఎప్పటికప్పుడు తన గ్లామర్డోస్ పెంచేస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఏది ఏమైనా స్వీట్ 16 లా కనిపిస్తూ అందరి హృదయాలను దోచుకుంటుంది ప్రణీత సుభాష్.




**నికితా దత్తా పాస్టెల్ చీర లుక్‌లో సొగసును చాటింది**



**రాశి ఖన్నా నిగూఢమైన హుందాతనం తో స్టన్స్ చేసింది**

# మరో 800 కోట్లు కొల్లగొట్టాలనా? పెద్ద ప్లానింగే!

తెలుగు సినిమా టైటిల్స్ మారడం అన్నది చాలా అరుదు. ఒకసారి ఫిక్సైన తర్వాత టైటిల్ మార్చాల్సి వస్తే? అది వివాదాస్పదమైతే తప్ప మార్చే ప్రశక్తే ఉండదు. కేవలం కథ ఆధారంగానే టైటిల్స్ నిర్ణయిస్తుంటారు. క్యాచీగా ఉండే టైటిల్స్ విషయంలో ఎంత మాత్రం దర్శక, నిర్మాతలు రాజీ పడరు. వివాదం తలెత్తినా? టైటిల్ ఛేంజ్ విషయంలో వీలైనంత వరకూ కన్విన్స్ చేసే ప్రయత్నం చేస్తుంటారు. ఇక్కడ న్యూమరాలజీల ఆధారంగా టైటిల్స్ పెట్టరు. ఆరకంగా మార్చే పరిస్థితి కనిపించదు. అయితే బాలీవుడ్ టైటిల్స్ విషయంలో న్యూమరాలజీలను బేస్ చేసుకుం టుందని తాజాగా ఓ సినిమా విషయంలో ప్రచారం జరుగుతోంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మికా మందన్నా, నవాజుద్దీన్ సిద్దీఖీ, పరేష్ రావల్ ప్రధాన పాత్రలో %-%తామా%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఆదిత్య సర్పోదర్ తెరకెక్కిస్తుండగా మడూక్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. చిత్రీకరణ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని దీపావళి కానుకగా చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా టైటిల్ మారింది. %-%తామ%-%కు బధులుగా %-%తామ్మా%-% గా మార్చారు. ఇంగ్లీష్ లో ఇదే టైటిల్ అదనంగా మరో %-%ఎమ్%-% చేరుతుంది. టైటిల్ ఇలా మార్చడంతో న్యూమరాలజీ ప్రకారం మార్చినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.శ్రద్ధా కపూర్ పేరుతో ఈ చిత్రం ముడి పడి ఉందని... ఆ నమ్మకంతోనే సెంటిమెంట్ గా మార్చారనే ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా ట్యాగ్ లైన్ %-%ఓ స్త్రీ... కల్ నహీ, పర్సో ఆ రహీ హై%-% కు స్త్రీ2కి సంబంధం ఉన్నట్లు మేకర్స్ భావించి టైటిల్ లో అదనంగా %-%ఎమ్%-% చేర్చినట్లు వార్తలొస్తున్నాయ. ఇదీ హారర్ కామెడీ జానర్ కావడంతో? స్త్రీ2 తరహాలో బ్లాక్ బస్టర్ అవుతుందని ఈ ఛేంజెస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. శ్రద్ధా కపూర్ నటించిన %-%స్త్రీ 2%-%ఊ హించని విజయం సాధించిన సంగతి తెలిసిందే.



ఓ మోస్తారు అంచనాలతో రిలీజ్ అయిన %-%స్త్రీ 2%-% ఏకంగా 800 కోట్ల వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. మడూక్ బ్యానర్ లోనే లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో ఓ సంచలనంగా మారింది. అదే సక్సెస్ ని మళ్లీ %-%తామ్మా%-% రిపీట్ చేయాలి? అన్న ఆలోచనతో ఇలా న్యూమరాలజీ బాట పట్టినట్లు ప్రచారం జరుగుతోంది. మరి దీని వెనుక అసలు కథ ఏంటి? అన్నది తెలియాలి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో %-%తామ్మా%-% పై అంచనాలు భారీగా ఏర్పడుతోన్న సంగతి తెలిసిందే. ప్రత్యేకించి రష్మికా మందన్నా సినిమాలో భాగమవ్వడంతో? అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.